



ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం ఫిబ్రవరి 02 , 2024 8 పేజీలు


# గ్రామ పంచాయితీల్లో ఇక ప్రత్యేక పాలన

- గ్రామాల్లో ముగిసిన సర్పంచ్ పాలన
- నేడు పంచాయతీల వారీగా బాధ్యతలు చేపట్టనున్న అధికారులు
- పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చెందుతున్న సర్పంచ్లు
- జిల్లాలో మొత్తం 474 గ్రామ పంచాయతీలు



జిల్లాలో సర్పంచ్ల పదవీకాలం ముగియనుం డడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అన్నిగ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించేందుకు జాబితాను సిద్ధం చేశారు. గురువారం సాయంత్రం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను జారీచేయనున్నారు. ఇప్పటికే ఆయా మండలాల పరిధిలో పనిచేస్తున్న అధికారుల జాబితాను సిద్ధం చేసిన జిల్లా అధికారులు ఆ మండలాల్లోనే గ్రామాల్లో ప్రత్యేక అధికారులుగా లకు మండలాల్లో పనిచేస్తున్న ఇరిగేషన్,సాగునీటిశాఖ, ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయ, ఉద్యానవన,రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులను నియమించేందుకు సిద్ధమయ్యారు. మైనర్,తండా పంచాయతీలకు నాన్ గజిటెడ్ అధికారులను నియమించనున్నారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖతోపాటు విద్యాశాఖ అధికారులను నియమించనున్నారు. ముఖ్యమైన శాఖల సిబ్బంది లేనిచోట పాఠశాలలో పనిచేస్తున్న హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లను కూడా నియమించేందుకు నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ కీతో పాటు ఇతర సామగ్రిని గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఉంచనున్నారు. చెక్ పవర్ పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రత్యేక అధికారికి ఇవ్వనున్నారు. వీరిద్దరి ఆధ్వర్యంలోనే నిధులు ఖర్చు చేయనున్నారు. ప్రత్యేక అధికారుల పాలన కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం సాయంత్రం ప్రత్యేక అధికారులను నియమిస్తామని, వారు రేపటి నుంచి విధుల్లో ఉంటారని తెలిపారు.

మిగితా 2లో...

# ప్రజల ఆశయాలు..ఆకాంక్షలే మా లక్ష్యం..మంత్రి సీతక్క

**మంచిర్యాల రూరల్ ,ఫిబ్రవరి 01,సూర్య మేజర్ న్యూస్.**



ఓట్ల కోసం , అధికారం కోసం బీఆరెస్ తరహాలో కుటిల రాజకీయం చేయమని ప్రజల ఆకాంక్షలు, ఆశలు, ఆశయాలను నెరవేర్చడానికి చిత్తశుద్ధి మరియు అంకిత భావంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, పంచాయితీ రాజ్ శాఖల మంత్రి దనసరి( సీతక్క) అనసూయ స్పష్టం చేశారు. గురువారం ఇంద్రవెల్లి సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్తూ మార్గమధ్యలో మంచిర్యాల లోని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాస గృహంలో ఆయనతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన కేసీఆర్ హంగు, ఆర్భాటాలకు దేశ రాజకీయాలు అంటూ హంగామాకు పరిమితమయ్యాడని ధ్వజమెత్తారు. తరువాయి..2లో

## సింగరేణి కార్మికులు దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### - సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్.**

దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల, కర్షకుల సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 16న నిర్వహిస్తున్న సమ్మెలో సింగరేణి కార్మికులందరు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు పిలుపునిచ్చారు. బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కు యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న కార్మికుల, రైతుల డిమాండ్లపై రైతు సంఘాలతో పాటు సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ సంఘాలు కలిసి దేశ వ్యాప్త సమ్మెకు పిలిపునివ్వడం జరిగిందని, సింగరేణిలోని అన్ని యూనియన్లు కలిసికట్టుగా సమ్మెను విజయవంతం చేసి, కార్మికుల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో సైతం కార్మికుల సొంతింటి కల, అలవెన్స్ లపై ఐటి మాఫీ, కొత్త గనుల కేటాయింపులు తదితర డిమాండ్లను సైతం నోటీసుల పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కాసిపేట 1గని ఫిట్ కార్యదర్శి దెబ్బటి తిరుపతి, కాసిపేట 2గని ఫిట్ కార్యదర్శి బుద్దే సురేష్, నాయకులు నాగవెల్లి శ్రీధర్, చైతన్య రెడ్డి, కల్వల శ్రీనివాస్, లింగాల రమేష్, దనిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## సిఎంఓఏఐ నూతన కార్యవర్గానికి జీఎం సన్మానం



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 01, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల జరిగిన కోల్ మైన్స్ అధికారుల అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) ఎన్నికల్లో సింగరేణి ఏరియా నుండి గెలుపొందిన ఏరియా నూతన కార్యవర్గాన్ని గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం,ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ మనోహర్ ఘనంగా సన్మానించి వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి అధికారుల సంఘం(సిఎంఓఏఐ) ఏరియా నూతన అధ్యక్షుడు రమేష్(కేకే ఓసిపి), ఉపాధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర్లు(ఆర్కేపి ఓసిపి మేనేజర్), ఏరియా కార్యదర్శి పైడీశ్వర్(ఏరియా స్టోర్స్ ఎస్ఈ), జాయింట్ కార్యదర్శులు నాగవర్ధన్(డిప్యూటీ అండర్ మేనేజర్), నరేష్(ఈ అండ్ ఎం డివైఎస్ఈ) రవి(ఐటీ ప్రోగ్రామర్), కోశాధికారి సంధ్యారాణి(ఎఫ్అండ్ఏ), జాయింట్ కోశాధికారి సంతోష్(సీనియర్ అండర్ మేనేజర్) లు గెలుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఇడి డిజిఎం రాజన్న,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీల్లో ఇక ప్రత్యేక పాలన

- గ్రామాల్లో ముగిసిన సర్పంచ్ పాలన
- నేడు పంచాయతీల వారీగా బాధ్యతలు చేపట్టనున్న అధికారులు
- పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చెందుతున్న సర్పంచ్లు
- జిల్లాలో మొత్తం 474 గ్రామ పంచాయతీలు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్ జిల్లా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ల పాలన గురువారంతో ముగియనుంది. సర్పంచ్ల ఐదేళ్ల పాలన ముగుస్తుండడంతో ప్రత్యేక అధికారులను నియమించేందుకు రంగం సిద్ధం చేశారు. మళ్లీ ఎన్నికలు నిర్వహించేంత వరకు గ్రామాల్లో వీరి ఆధ్వర్యంలోనే పాలన కొనసాగనుంద,ప్రజాసమస్యలు ప్రత్యేక అధికారి పాలనలోనే పరిష్కరించనున్నారు. గ్రామాల స్థాయిని బట్టి గెజిటెడ్ అధికారుల నుంచి నాన్ గెజిటెడ్ అధికారుల వరకు నియామకం చేయనున్నారు. పదవీకాలం ముగుస్తున్నా సర్పంచ్లు మాత్రం బకాయిల పై ఆందోళన చెందుతున్నారు. చేసిన పనులకు వెంటనే నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.నేటి నుంచి పంచాయితీల్లో అధికారుల పాలన సర్పంచ్ పదవీకాలం ఐదేళ్లు పూర్తవుతుండడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు మొగ్గుచూపింది. సర్పంచ్లకు గడువు ఇవ్వకుండానే అధికారులను నియమిస్తున్నారు. జిల్లాలోని 474 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. జిల్లాలో మేజర్ గ్రామ పంచాయతీలతో పాటు మైనర్ గ్రామ పంచాయతీలు, తండా గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఈ పంచాయతీల పరిధిలో ఈజీయస్ కింద పలు అభివృద్ధి పనులను చేపట్టారు. గ్రామపంచాయతీల నూతన భవన నిర్మాణాలు, పల్లె ప్రకృతివనాలు, డ్రైనేజీలు, ఇతర నిర్మాణ పనులు చేపట్టారు. ఈజీయస్ తో పాటు ఇతర శాఖల నిధులు విడుదల చేస్తారని మైనర్ రోడ్డు పనులు, కాలనీల్లో రోడ్ల నిర్మాణం చేపట్టారు. శాసనసభ ఎన్నికల ముందు నుంచి గ్రామాల్లో చేసిన పనులకు నిధులు విడుదల కాలేదు. కేంద్రం కూడా ఈజీయస్ కింద చేపట్టిన పనులకు నిధులు విడుదల చేయలేదు. గ్రామ పంచాయతీల పరిధిలో చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు దాదాపు కోట్లలో ఉన్నాయి.ఈ పనులన్నీ ఈజీయస్ ద్వారా చేపట్టిన బిల్లులు రాక పదవీవిరమణ చేస్తున్న కొన్ని గ్రామాల సర్పంచ్లు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇవేకాకుండా పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు వస్తాయని కొన్ని గ్రామాల్లో పనులు చేశారు.గత కొన్నినెలలు విడుదల కాకపోవడం వల్ల బిల్లులు చెల్లింపులు




చేయలేదు.వాటికి సంబంధించి కూడా పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉందని మాజీ సర్పంచ్ లు తెలిపారు. గురువారం తో సర్పంచ్లు పదవీ విరమణ చేస్తుండడంతో బిల్లు లపై ఆందోళనలో ఉన్నారు.అధికారులను కలుస్తూ బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నారు. పదవీ విరమణ తర్వాత పెండింగ్ బిల్లు లు విడుదల అవుతాయో లేదోనని ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది సర్పంచ్లు త్వరగా నిధులు విడుదల చేయకపోతే ఆందోళ నలకు దిగేందుకు సిద్ధమవుతున్నారు. కొన్ని గ్రామాల్లో పనులు పూర్తిచేసినా ప్రారంభోత్సవాలు చేయకుండానే పదవీవిరమణ చేయాల్సి వస్తుందని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారడం, కొత్త ఎమ్మెల్యేలు రావడంతో పాత ప్రభుత్వ హయాంలో చేపట్టిన భవనాల నిర్మాణానికి వారు త్వరగా మొగ్గు చూపకపోవడం వల్ల చాలా గ్రామాల్లో సర్పంచ్లు భవనాలు నిర్మాణాలు చేసినా ప్రారంభో త్సవాలు చేయకుండానే పదవీ విరమణ చేయనున్నారు.

# ప్రజల ఆశయాలు ఆకాంక్షలే మా లక్ష్యం ..మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి...

ప్రగతిభవన్,సెక్రటేరియట్ లాంటి సౌదాలు నిర్మించి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశాడని ఆరోపించారు.మారుమూల గ్రామాల్లో,తండాల్లో,ఆదివాసి ప్రాంతాల్లో వారి జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకునే ప్రయత్నం చేయలేదని వారిని పూర్తిగా విస్మరించాడని ఆమె విమర్శించారు.నిరుద్యోగ సమస్యలు నిర్మూలిస్తామని ఎన్నికల సందర్భంగా ప్రకటించిన కేసీఆర్ ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో వెల్లడించాలని సవాల్ చేశారు. కోదండరాం లాంటి ఉద్యమకారునికి ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఎందుకు అక్కసు వెల్లకక్కుతున్నారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సాగరహారంలో లక్షలాది మందిని ఏకతాటిపై తీసుకువచ్చి ఆంధ్ర పాలకుల గుండెల్లో దడ పుట్టించింది కోదండరాం కాదా అని ఆమె నిలదీశారు. తెలంగాణ త్యాగధనులను వాడుకొని వదిలిపెట్టే తత్వం బిఆర్ఎస్ కి ఉందని ఆమె విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితి ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐదవ తేదీలోపే అందరికీ జీతాలు ఖాతాలో పడుతున్నాయని ఆమె తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రశ్నించే తెలంగాణ ఉద్యమకారుల గొంతు నొక్కడంతో పాటు ధర్నా చౌక్ను ఎత్తివేసిన ఘనత బిఆర్ఎస్కు దక్కిందని ఆమె అన్నారు.తెలంగాణ పేరును శాశ్వతంగా రూపుమాపడానికి కేసీఆర్ టిఆర్ఎస్ను బీఆర్ఎస్గా మార్చి చేతులు కాల్చుకున్నాడని ఆమె అన్నారు.తెలంగాణ పేరును కనుమరుగు చేయాలని కుట్ర పన్నిన కేసీఆర్కు శాసనసభ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆమె అన్నారు.జిల్లాలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండు పంటలకు సాగునీరు అందించడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆమె ఆరోపించారు.కడెం ప్రాజెక్టు ఆధునికరణకు నిధులు కేటాయించినట్లు ఆమె తెలిపారు.అలాగే జిల్లాలో నీటి వనరులను సద్వినియోగం చేసుకొని సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు.జిల్లాలో ఎక్కువగా రక్తహీనత వ్యాధితో బాధపడుతున్నట్టు తమ పరిశీలనలో వెల్లడైందని ఇకమీదట అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సంకల్పించినట్లు తెలిపారు.

## స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామకాల్లో ప్రతిభ కనబర్చిన అక్క చెల్లెలు

- ఒకే ఇంట్లో ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగం

**ఖానాపూర్,ఫిబ్రవరి01,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని సుభాష్ నగర్కు చెందిన లచ్చిరామ్ పార్వతి ల కూతుర్లు జాదవ్ శోభ,జాదవ్ జ్యోతిలు బిఎస్సి నర్సింగ్ చేసి,హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రులైన యశోద,కేర్హాస్పిటల్లో ఉద్యోగాలు చేస్తూ,ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. స్టాఫ్ నర్స్ ఉద్యోగం కోసం ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియమకాల్లో ఉద్యోగం సాధించి,నిన్న రాష్ట్ర ప్రభుత్వం నుండి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. వీరి తండ్రి లచ్చిరామ్ గిరిజన సంక్షేమ వసతి గృహంలో చిరు ఉద్యోగం చేస్తూ రిటైర్ అయ్యారు.ఎంతో కష్టపడి తన ఇద్దరు కుతుర్లను చదివించారు. ఎప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తమ తండ్రీ ఆశయాన్ని సాధించడం చాలా ఆనందంగా ఉంది అని జాదవ్ శోభ,జ్యోతిలు అన్నారు.ఒకే ఇంట్లో ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన సందర్భంగా స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పౌజియ షబ్బీర్ పాషా యువతులను అభినందించారు.మా కాలనీకి ,ఖానాపూర్ పట్టణానికి గర్వకారణం అని ఫౌజీయ షబ్బీర్ పాషా అన్నారు.





### రైల్వే లైన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

## - విద్యార్థి యువజన సంఘుల జిల్లా అధ్యక్షులు మెస్రం భాస్కర్

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 01 సూర్య మేజర్ న్యూస్**

రైల్వే లైన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగిందని,విద్యార్థి యువజన సంఘాల అధ్యక్షులు మెస్రం భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ రైల్వే లైన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు దాదాపు నెల రోజులవరకు కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యేవరించడం సిగ్గుచేటుగా భావిస్తున్నామని అన్నారు .అదిలాబాద్ జిల్లా విద్యార్థి యువత ప్రజల చిరుకాల కోరికా అదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే లైన్, ఆదివాసి జిల్లా ఉట్నూర్ కేంద్రంగా గిరిజన యూనివర్సిటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయం, కావాలని డిమాండ్ చేశారు.పఠాన్ చేరు వద్దని అంటున్నారన్నారు. పరిశోధకుల బృందంతో సర్వేలు తీసుకొని కేంద్ర బడ్జెట్ లో బిల్ పాస్ చేయాలని కోరారు లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రం ఉద్యమం తరహా అదిలాబాద్ జిల్లా నుండి ఆర్మూర్ రైల్వే లైన్




ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘుల అధ్వర్యంలో తీవ్ర ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బంద్ విజయవంతం చేసి మద్దతుగా నిల్చిన సహకరించిన ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో,జిల్లాలో అన్ని విద్యార్థి యువజన సంఘాల నాయకులు మడావి,గణేష్,గేడం, కేశవ్,సలాం వరుణ్ ,కోట్నూరి ప్రవీణ్,రవి,మల్లేష్, భీంరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి సభను విజయవంతం చేయాలి-మంత్రి సీతక్క

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి1, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో తెలంగాణ గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫర, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఫిబ్రవరి 2 శుక్రవారం ఇంద్రవెల్లి లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క,కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి భారీ బహిరంగ సభను ఇంద్రవెల్లిలోనే నిర్వహించడం జరిగిందని, ఆ దళిత గిరిజన





దండోర సభ భారీ విజయం సాధించింది అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కూడా ఈ జిల్లా నుంచి పాదయాత్ర చేపట్టారని అన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హొదాలో ఇంద్రవెల్లి లోనే భారీ బహిరంగ సభ నిర్వహించడానికి నిర్ణయం తీసుకోవడం జిల్లా జిల్లా వెనకబాటుతనాన్ని పోగొట్టడానికి అని అ అన్నారు. అదిలాబాద్ జిల్లా వెనుకబడిన జిల్లాగా ఉండడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం ఇష్టం లేదని,అందుకే విజయయాత్ర లు,భారీ బహిరంగ సభలు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు చెందిన ఇంద్రవెల్లి కాంగ్రెస్ కు మొదటి ప్రాధాన్యత అని అన్నారు. అదిలాబాద్ జిల్లాలో ఉన్న పేదరికం, వెనుకబాటు ను నిర్మూలించడమే కాంగ్రెస్ లక్ష్యం అని అన్నారు. గత ప్రభుత్వం ఈ జిల్లాని పూర్తిగా విస్మరించిందని, కనీస సౌకర్య లు విద్యా, వైద్యం అందించలేక పోయారని, జిల్లాలోని కొన్ని ప్రాంతంలో సరైన వైద్యులు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఎలాంటి జాబ్ నోటిఫికేషన్ ఇవ్వలేదని, నిరుద్యోగులను కేవలం ఓట్లప్పుడు మాత్రమే మాయమాటలు చెప్పి నోటిఫికేషన్ ఇస్తామని ఎలక్షన్లలో వాడుకోవడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం తమ స్వార్థాల కోసం ఇక్కడ చేపట్టాల్సిన ప్రాణహిత– చేవల ప్రాజెక్టును బయటికి తరలించారని కాలేశ్వరం పేరుతో వేలకోట్ల కుంభకోణానికి తెరలేపారని అన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా యువతీ, యువకులు, ప్రజలు ఇంద్రవెల్లి ఉద్యమ స్ఫూర్తితో, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తొలిసారి నిర్వహించే భారీ బహిరంగ సభ ను విజయవంతం చేసి,ఈ జిల్లాను అన్ని జిల్లాలతో సమానంగా అభివృద్ధి చేసుకోవాలని ఆలోచనతో ముందుకు సాగాలని కోరారు.

## బిఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కాంగ్రెస్‌లో చేరిక



**గుడిహత్నూర్,జనవరి 01, మేజర్ సూర్య న్యూస్**
ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి జిల్లా జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో గుడిహత్నూర్ టిఆర్ఎస్ మాజీ కన్వీనర్ కరాడ్ బ్రహ్మానందం మన్నూర్ మాజీ సర్పంచ్ జలంధర్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు మంత్రి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో అదిలాబాద్ పార్లమెంట్,కోఆర్డినేటర్,నరేష్ జాదవ్, బోథ్ ఇంచార్జ్ ఆడే గజానంద్ నాయకులు ఆసిఫ్ ఖాన్ మాజీ సర్పంచ్ బాలాజీ పటేల్ ఆరిఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్ పై ఎం.పీ.ఓ.రాక

**బోథ్ ,ఫిబ్రవరి01,సూర్య మేజర్ న్యూస్**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని మండలాలఎం.పీ.వో.లను డిప్యూటేషన్ పై బదిలీ చేయడం జరిగింది. అందులో భాగంగా బోథ్ మండల కేంద్రంలోని ఎం.పీ.డీ.వో ఆఫీసులో డిప్యూటేషన్ పై ఎం.పీ.ఓ.గా మహేందర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇంతకుముందు బాధ్యతలు నిర్వహించిన ఎం.పీ.వో. జీవన్ రెడ్డి ఇంద్రవెల్లి కి బదిలీ అయ్యారు.

## ప్రకృతి విపత్తుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగివుండాలి

**కడెం,ఫిబ్రవరి01,సూర్య మేజర్ న్యూస్**
ప్రకృతి విపత్తుల పట్ల విద్యార్థులకు తప్పక అవగాహన కలిగి ఉండాలని నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీం ఇన్స్ట్రక్టర్ పింటూ నంది అన్నారు. గురువారం రోజున నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రకృతి విపత్తుల వల్ల కలిగే అనర్థాల పట్ల ఎన్డిఆర్ఎఫ్ టీం సభ్యులు వివరించి,అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రజలకు నీటి ద్వారా కానీ,భూకంపాలు కానీ గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ద్వారా ప్రాణాలను రక్షించే విధానాన్ని,పలు ప్రలయాల వల్ల జరిగే అనర్థాలను ఎలా ఎదుర్కోవాలి,అనే విధానాలను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కడెం తాసిల్దార్ సుజాత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏ ఎస్సై భీమ్ రావ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యాయులు , ఎన్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ ప్రశ్నపత్రాల భద్రతపై ఎస్పీకి వినతి

**నిర్మల్ ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్**
వచ్చే మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాల భద్రతపై డీఐఈఓ జాదవ్ పరశురామ్ జిల్లా ఎస్పీ జానకి షర్మిలకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గతంలో ప్రశ్నపత్రాలు పట్టణ పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచే వారిమని ప్రస్తుతం స్ట్రాంగ్ రూమ్ తొలగించారని తెలిపారు. స్పందించిన ఎస్పీ ప్రశ్న పత్రాలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో భద్రపరచుకోవాలని సూచించారు.



### కాంగ్రెస్ బారీబహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన

# నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు



**నిర్మల్ ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్**
నేడు ఇంద్రవెల్లిలో జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి సభా ఏర్పాట్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు ఏర్పాట్లను గురించి అడిగారు. సీఎం సభకు భారీగా జన సమీకరణ చేస్తున్నట్లు ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి లక్ష మందికి పైగా ప్రజలు హాజరయ్యే బారిబహిరంగ సభ ను పరిశీలించారు. శ్రీహరి రావు గారితో పాటు రమణ రెడ్డి,భీమ్ రెడ్డి ,గంగాధర్ తదితరులు ఉన్నారు.

## బాబాసాగర్ గ్రామంలో ముగిసిన వాలీబాల్,కబడ్డీ పోటీలు



**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 01 సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని బాబాసాగర్ గ్రామంలో సయ్యద్ సాబీర్ హుస్సేన్ స్మారకార్థం కబడ్డీ, వాలీబాల్ పోటీలు గురువారంతో ముగిశాయి.గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో చింతలమానేపల్లి గ్రామానికి చెందిన యువకులు వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి,సెకండ్ స్థానాన్ని బాబాసాగర్ జట్టు కైవసం చేసుకుంది. కబడ్డీలో ఫస్ట్ ప్రైజ్ అందవెల్లి గ్రామానికి చెందిన యువకులు సాధించగా సెకండ్ ప్రైజ్ చేడువాయి గ్రామానికి చెందిన యువకులు సాధించారు. కాగా స్థానిక ఎంపీపీ దుబ్బుల నానయ్య, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ నాజీమ్ హుస్సేన్, బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డబ్బుల నానయ్య, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు నాజీమ్ హుస్సేన్, పంచాయతి సెక్రటరీ శంకర్, ఉపసర్పంచ్ జాబరి భాస్కర్, అజీమ్ హుస్సేన్, బాలు, తొంబిరె శ్రీనివాస్ ఆయా గ్రామాలకు చెందిన తదితరులు పాల్గొన్నారు.

## రగ్బీ క్రీడలను ప్రారంభించిన ఎస్సై రాజేష్



**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియాలోని విశ్వశాంతి హై స్కూల్లో గురువారం అండర్ 14 జిల్లాస్థాయి బాలబాలికల రగ్బీ ఎంపిక పోటీలను శ్రీరాంపూర్ ఎస్సై రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి పోటీలలో రాణించాలాని, తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమిని రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి మహేష్ , ప్రిన్సిపాల్ మహేందర్, రమేష్ ,పి ఈ టి లు రాజలింగు, వంగ కుమార్ ,నాయకులూ ఆవునూరి సురేష్ ,గంధం ప్రణీత్ ,సీనియర్ క్రీడాకారులు బానేష్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో జారిపడి ఒకరి మృతి

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 01, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని కర్జవల్లి గ్రామ సమీపంలో గల వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి కౌటాల మండలం శీర్షా గ్రామానికి దేవ గట్టయ్య – బీరక్క సంతానంకు చెందిన దేవా నరేష్ (19) అనే యువకుడు గురువారం మృతి చెందాడు. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం శీర్షా గ్రామం నుండి పంట చేలల్లో గొర్లను మేపేందుకు వచ్చి సమీపంలో గల వ్యవసాయ భూమిలో గల బావిలో మంచినీటి కోసం దిగుతున్న గ్రామంలో కాలు జారి ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడని తెలిపారు. కాగా దేవ నరేష్ ఒక్కడే కుమారుడు కావడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయగా ఎస్ఐ సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు తెలిపారు.



దేవా నరేష్ ( ఫైల్ ఫోటో )

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**బోథ్, ఫిబ్రవరి 01 సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నాయి బ్రాహ్మణ కుల సభ్యులు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సభ్యులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులస్థుడైనా బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకుర్ కి భారతరత్న ప్రకటించడాన్ని హర్షస్తు కృతజ్ఞతగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓ.బి.సి మోర్చా ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గొల్ల రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం వ్యవసాయ కార్మికుల కోసం రైతుల కోసం ఇంతగానో కృషి చేశారని,వారి కృషికి తగినట్టుగానే బీహార్ మాజీ ముఖ్యమంత్రి ఠాకుర్ సేవలను గుర్తించి ప్రధాని నరేంద్ర మోడీ భారతరత్నం ప్రకటించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాలను ఎన్నటికీ మరిచిపోరాని అందుకు నిదర్శనమే కర్పూరి ఠాకుర్కి భారతరత్న ప్రకటించడం అని గోల్ల రాజుతెలిపారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కుల సంఘ సభ్యులు బిజెపి పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలకు ఈడిఐఐ అధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



**కడెం,ఫిబ్రవరి 01 ,సూర్య మేజర్ న్యూస్**
ఈడిఐఐ ఆధ్వర్యంలో గురువారం కడం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో మహిళలకు జీవనోపాదులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో చేపల పెంపకం, వలలు అల్లడం, చేపల పచ్చడి, ఎండు చేపల మార్కెటింగ్, చేప నూనె తయారీ మొదలైన వాటిపై శిక్షణ ఉంటుందని అన్నారు. శిక్షణ తర్వాత వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని మరియు ఫుడ్ లైసెన్స్ వ్యాపారం నిర్వహించడానికి అన్ని రకాల సహకారం చేస్తుందని ఈడిఐఐ మాస్టర్ ట్రైనర్ దేవేందర్ నాయక్ అన్నారు. ఇందులో మహిళలు, ఈడిఐఐ సభ్యులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాగజ్ నగర్,ఫిబ్రవరి 01, సూర్య మేజర్ న్యూస్:**
పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నాఫెడ్ తరఫున మార్క్ ఫెడ్ వారు నిర్వహించనున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కంది పంటను పత్తి పంటలో అంతర్ పంటగానే కాకుండా వివిధ రకాల పప్పు దినుసుల పంట సాగుబడి కూడా పెద్ద ఎత్తున చేయాలని కోరారు. రూ.9753 మద్దతు ధరతో కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కందులను రైతులు ఈ కేంద్రానికి తీసుకు వచ్చి వారం రోజుల లోపే డబ్బులు అకౌంటులో పొందవచ్చని తెలిపారు.అలాగే కేంద్ర ప్రభుత్వం పప్పు దినుసుల సాగును పెంచడంకోసం కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ ఇంఛార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు, భాజపా పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్, దెబ్బటి శ్రీనివాస్ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి సింగరేణి కళావేదికలో విపత్తులపై విద్యార్థులకు అవగాహన



**బెల్లంపల్లి టౌన్,ఫిబ్రవరి01,సూర్య మేజర్ న్యూస్,**

జాత్ జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం పదో బెటాలియన్ విజయవాడ కమాండెంట్ ఆధ్వర్యంలో బెట్ విద్యార్థులకు బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి విదా కళావేదికలో గురువారం అవగాహన సదస్సు కళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో హరికృష్ణ హాజరై కార్యక్రమాన్ని నిర్వ ప్రారంభించారు. విపత్తుల సమయంలో, గ్యాస్ ఆర్డీ లీకేజీ, ఇతర అగ్ని ప్రమాదాలు ఇతర విపత్తులపై ప్రార సంపూర్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి సదయ్య ఫైర్ అధికారి అనిల్, వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్య, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఏసిపి సదయ్య



**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి01, సూర్య మేజర్ న్యూస్ ,**

రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని బెల్లంపల్లి ఏసిపి సదయ్య అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి పట్టణం ఏఎంసీ గ్రౌండ్లో వాహనాదారులకు ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. వాహన చోదకులు నిబంధనలు సక్రమంగా పాటించకపోవడం వలన తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. బైక్ నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. కార్ నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని రోడ్లపై జాగ్రత్తగా నడుపుకుంటూ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు స్థానిక ఎస్ఐ, సీఐ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

**సారంగాపూర్ ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ ఎమ్మార్వో శ్రీదేవి విద్యుత్ శాఖ ఏఈ బానోత్ సాయి కిరణ్ గంతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.



గురువారం కౌట్ల బి బిజెపి నాయకులు అవార్డ్ గ్రహీతలు శ్రీదేవి, సాయి కిరణ్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికగా మెమొంటోను అందజేశారు. నిజాయితీగా మని చేస్తూ ఉన్న వారిని ఎప్పుడూ ప్రభుత్వ గుర్తిస్తుంది,ఇలాంటి ఉత్తమ వదవులు, అవార్డుల మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అయిరా రాజారెడ్డి, ఇప్ప శ్రీకాంత్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, వంగ దయాకర్ రెడ్డి విద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## బెజ్జూర్ లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**బెజ్జూర్,ఫిబ్రవరి 01,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలో ఎంఎల్ఏ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు గురువారం సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.కుశ్నపల్లి గ్రామం వద్ద గల వాగుపై 2.7 కోట్లు,కుకుడ,రంగాపూర్ గ్రామాల మధ్య గల వాగుపై 2.54 కోట్ల నిధులతో చెక్ డ్యాముల నిర్మాణానికి పూజ చేశారు.ముందుగా ఆయా అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన ఎంఎల్ఏకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చెక్ డ్యాంల నిర్మాణాల వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని,పశువులకు తాగునీరు దొరుకుతుందని,అలాగే రైతుల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని వారన్నారు.వీటి వల్ల మారుమూల ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని వారన్నారు.మండలంలో మొత్తం ఐదు చెక్ డ్యాంలు మంజూరయ్యాయని త్వరలోనే మిగతా మూడు చెక్ డ్యాములకు భూమి పూజ చేసి ప్రారంభిస్తామని తెలిపారు.జూన్ నెల లోపు డ్యాముల నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందించారు.అనంతరం సిద్ధాపూర్ గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బోర్ వెల్ కోసం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏకు తమను అటవీ శాఖ అధికారులు తమ భూముల్లో ట్రాక్టర్లతో దున్నుకోనివ్వడం లేదని,గిరి వికాసం పథకం ద్వారా సాగునీరు అందించే విధంగా చూడాలని గ్రామస్తులు తెలిపారు.ప్రజల సమస్యలు తీర్చడానికి సిద్ధంగా ఉన్నామని త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఎల్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గావ్ చలో కార్యక్రమం సందర్భంగా సులుగుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కర్పేత రమేష్,ఏనుక శ్రీహరి వారి అనుచరులు స్వచ్ఛందంగా ఎంఎల్ఏ సమక్షంలో బిజెపి పార్టీ కండువా కప్పుకున్నారు.తదనంతరము ఎల్కపల్లిలో గత 20 రోజుల నుండి నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఎంఎల్ఏ హాజరై విజేతలకు బహుమతులను అందించారు.ప్రథమ బహుమతి పోలీస్ జట్టుకు,ద్వితీయ బహుమతి ఎల్కపల్లి జట్టుకు షీల్డ్ తో పాటు నగదు బహుమతిని అందించారు.ఈ సందర్భంగా తమకు ఆటలు ఆడుకోవడానికి స్టేడియం కావాలని క్రీడాకారులు తెలిపారు.ఇట్టి విషయమై ఎంఎల్ఏ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పంద్రం పుష్పలత,భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధోనీ శ్రీశైలం,ఎంపిటిసిలు పర్వీన్ సుల్తానా,ఆత్రం సాయి,ఇరిగేషన్ డీఈ భద్రయ్య,ఈఈ ప్రభాకర్,జేఈ అజయ్ కుమార్,ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు చప్పిడి సత్యనారాయణ,మాజీ ఎంపిపిలు మహోహర్ గౌడ్,కొప్పుల శంకర్,భాజపా మండలాధ్యక్షుడు బాలకృష్ణ,మాజీ వైస్ ఎంపిపి తాళ్ళ రామయ్య,బాజపా నాయకులు వసీఉల్లఖాన్,రాకేష్, సిడాం సంతోష్,కొర్తే తిరుపతి,జాడి దిగంబర్ పాల్గొన్నారు.





## డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ పై అవగాహన కలిగించిన ఎంవిఐ యోగేశ్వర్ సింగ్



**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 01 సూర్య మేజర్ న్యూస్,**

రోడ్డుపై భద్రతే మన జీవిత బద్ధత అని భద్రత సూత్రాలు పాటించి కాలం విలువైనది అంతకంటే ప్రాణం విలువైనదని రోడ్ సేఫ్టీ విధానంపై. ఎం వి ఐ . యోగేశ్వర్ సింగ్ బెల్లంపల్లి కాంటా చౌరస్తా నుండి బెల్లంపల్లి లోకల్ మరియు మండలాలకు వెళ్ళు ఆటో స్టాండ్ వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక ఆటో డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఫోర్ వీలర్.గాని టు వీలర్ వారు గాని ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి టు వీలర్ వారు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలని చెప్పి వారి యొక్క.కుటుంబం. సంతోషంగా జీవిస్తారు. భద్రతగా ఉంటుందని . యాక్సిడెంట్.సంభవించినప్పుడు మనిషికి త్రీవ గాయాలు తగిలినప్పుడు డ్రైవర్ బాధ్యతగా హాస్పిటల్‌లో చేర్పించి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలు నడపరాదు. మైనర్లకు బండి ఇచ్చిన తో తండ్రి పై కేసు పెట్టడం జరుగుతుంది. రోడ్డు భద్రత కార్యక్రమాలు ఫిబ్రవరి 14 వరకు కొనసాగుతాయి అని చెప్పి తెలియజేయడం జరిగింది. యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ లైసెన్సులు రెన్యువల్ అలాగే కొత్త లైసెన్స్ విషయంపై ఆర్డిఏ కు విన్నవించుకోవడం జరిగింది ఆ విషయంపై త్వరగా ఒక నిర్ణయం తీసుకుంటామని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ నాయకులు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్కే -1 ఎ సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను

## పరిశీలించిన ఏరియా జిఎం ఎ.మనోహర్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 01, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా ఆర్కే 1ఎ గని వద్ద ఫిబ్రవరి 21వ తేదీ నుంచి ఘనంగా నిర్వహించుకునే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను గురువారం అధికారులతో కలిసి పరిశీలించిన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే సమ్మక్క సారక్క జాతర ఈనెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు ఆర్కే – 1 ఎ గని వద్ద నిర్వహించుకోవడానికి యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలియజేశారు, 21వ తారీకు రోజున సారలమ్మ ను గద్దె మీదికి తీసుకొస్తారని, 22వ తారీకు రోజున సమ్మక్కను గద్దే ల వరకు తీసుకురావడ జరుగుతుందని. అదేవిధంగా 23వ తారీకు రోజున మొక్కులు చెల్లించుకొని 24వ తారీఖు రోజున మళ్లీ తిరిగి వన ప్రవేశం చేయడం జరుగుతుంది అని అన్నారు.కావున భక్తులు, సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు అందరు కూడా వచ్చి సమ్మక్క సారక్కను దర్శించుకుని అమ్మవారి యొక్క ఆశీస్సులు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు.ప్రతిసారి ఏర్పాటు చేసినట్టుగానే ఈ సంవత్సరం కూడా అన్ని ఏర్పాట్లను ఘనంగా చేయటం జరుగుతుందని కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏజీఎం ఈ అండ్ ఎం నాగరాజు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఆర్కే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఆర్కే వన్ ఎ గని మేనేజర్ జయంత్, రామకృష్ణాపూర్ ఏరియా సివిల్ డివైఎస్ఈ ఎస్.శ్రీధర్, జెఈ దేవ్ కుమార్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## కౌట్ల బి గ్రామ పంచాయతీ సర్పంచ్‌కు ఆత్మీయ వీడ్కోలు



**సారంగాపూర్ ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి నిర్మల్ జిల్లాలో నేటితో తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీలు ఆత్మీయ వీడ్కోలు సంబరంగా జరుపుకున్నారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల్ కౌట్ల బి గ్రామా సర్పంచ్ యశోద పోత రెడ్డి కృషితో ఉపసర్పంచ్ బట్టు సాయన్న, గ్రామ పాలకవర్గం, ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. జిల్లాలో ప్రథమ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు రావడం కూడా జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారుల సాయంతో పనులు పూర్తి చేశారు. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్మల్ నియోజకవర్గ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సహకారంతో కౌట్ల బి గ్రామాన్ని మోడల్ గ్రామ పంచాయతీగా రూపుదిద్దరూ దీంతో గ్రామ ప్రజలందరూ ఈ ఆత్మీయ వీడుకోలు సభలో ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు, గ్రామ అధికారులు, పారిశుద్ధ కార్మికులు అందరూ కలిసి సర్పంచ్‌ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం చించోలి యం గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన రాజకీయ ఉద్దండు మాజీ మంత్రి వర్యులు పిసిసి అధ్యక్షులు పి నర్సారెడ్డి మృతి పట్ల గ్రామస్తులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో చేసిన అభివృద్ధి పనులలో ఎలాంటి లోపాలు జరిగిన తెలియకుండా చేసిన తప్పులను మంచి మనసుతో క్షమించాలని సమావేశంలో ప్రజలకు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఎక్స్ ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు, అంగన్వాడి ఆశ వర్కర్లు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ల సేవలు మరువలేనివి- ఎంపీఓ షేక్ కలీం

### - సర్పంచ్ గ్రామ పంచాయతీకి బహుమతిగా ట్రాక్టర్ అందజేత



**సోన్, ఫిబ్రవరి 01, సూర్య మేజర్ న్యూస్:**

గ్రామాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచ్ ల సేవలు మరువలేనివని ఎంపీఓ షేక్ కలీం అన్నారు. సోన్ మండలం కడ్తాల్ గ్రామ సర్పంచ్ బర్మ లక్ష్మి రాజ నర్సయ్య పదవీ కాలం గురువారం ముగియడంతో గ్రామ పంచాయితీకి సొంత ఖర్చులతో ట్రాక్టర్ ను బహుమతిగా ఇచ్చారు. ఐదేళ్ల కాలంలో గ్రామస్తులకు చేసిన సేవా ఎంతో సంతృప్తి నిచ్చిందని సర్పంచ్ లక్ష్మీ రాజ్య నరసయ్య అన్నారు. అంతకుముందు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు గ్రామ పాలక మండలిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుమయ్య తదితరులు పాల్గొన్నారు.

### బాలికల పాఠశాలకు సీసీ కెమెరాలు

## విరాళంగా అందజేసిన ఉపాధ్యాయురాలు

**ఖానాపూర్ , ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జెడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలు గా పనిచేస్తున్న శ్రీలత పాఠశాలకు 15వేల రూపాయల విలువచేసే సీసీ కెమెరాలను విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణికి అందజేసినారు. సీసీ కెమెరాలు విరాళంగా అందజేసిన శ్రీలతను తోటి ఉపాధ్యాయినిలు, పుర ప్రముఖులు అభినందించి కృతజ్ఞతలు తెలిపినారు.

సూర్య



## బంగారు,రజత పథకాలు సాధించిన ఎం జె పి విద్యార్థులు



**లక్షెట్టిపేట,ఫిబ్రవరి01,సూర్య మేజర్ న్యూస్**

మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలకు చెందిన క్రీడాకారులు బంగారు పతకంతో పాటు 10 రజత పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జనవరి 31న మంచిర్యాల జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలుసీసీసీ నస్పూర్ లోని సాధన గ్రూప్స్ పాఠశాలలో నిర్వహించారు. అథ్లెటిక్స్ మీట్ లో మహాత్మా జ్యోతిభాపూలే లక్షెట్టిపేట విద్యార్థులు. రిత్విక్ 6వ తరగతి లాంగ్ జంప్ అండర్ 10 లో బంగారు పథకం సాధించా డు. అలాగే అఖిల్.రిషిక్ వర్మ. 6వ తరగతి రజత పథకాలు సాధించారు. అండర్ 10 లో రేలా 4ఐ100 లో. రిషిక్ వర్మ, సిధార్థ, అన్వేష్, అఖిల్, రజత పథకాలు సాదించారు.అండర్ 12 విభాగంలో అంజన్న, రంజిత్, మణిరజ్, సిద్దు, రజత పథకాలు సాధించారు.. లాంగ్ జంప్ బంగారు పథకం సాధించిన రిత్విక్ 6 వ తరగతివిద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీనభద్రాద్రి కొత్తగూడెం లో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ మీట్ లో పాల్గొంటా రని చెప్పారు . పథకాలు సాధించిన క్రీడాకారులను ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్ రెడ్డి, ఏటీపీ సునీత,పీడీ రాజేష్,పి ఇ టీ కార్తీక్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పాఠశాలలో మాక్ పోలింగ్

**నిర్మల్ ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని కురాన్ పేట్ రెసిడెన్షియల్ స్కూల్ యుఆర్ఎస్ విద్యార్థుల అవగాహన కొరకు గురువారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ వి నర్సయ్య విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు క్యూ పద్ధతిలో వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనితోపాటు ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## రాజకీయ కక్షతోనే ఢిల్లీ సీఎంకు ఈడీ నోటీసులు

**నిర్మల్ ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్**



ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షులు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రివాల్ ను రానున్న ఎంపీ ఎలక్షన్స్‌లో ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు బిజెపి ప్రభుత్వం ఈడి కేసులు వేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ హైదర్ అన్నారు. గురువారం నిర్మల్ పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 40 సీట్లు కైవసం చేసుకుంటుందని భయంతో కేంద్రం కుట్రలు చేస్తోందని పేర్కొన్నారు.



## రోడ్డు నియమాలు పాటించిన వారికి సన్మానం

**నిర్మల్ ఫిబ్రవరి01,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు నియమాలను పాటించే వాహనదారులను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు ఇందులో సిఐ పురుషోత్తం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాలలో సత్తా చాటిన గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

**భైంసా,ఫిబ్రవరి 01,సూర్య మేజర్ న్యూస్**





గురుకృపా వృత్తివిద్య కళాశాలలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ పూర్తి చేసి వరంగల్ కెఎంసి క్యాంపస్ లో బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసిన అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన విజయ,ఆదిలాబాద్ రిమ్స్ లో బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన దేగాం గ్రామానికి చెందిన ప్రతిభ నర్సింగ్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తమ కళాశాల పూర్వ విద్యార్థులను గురుకృపా కళాశాల డైరెక్టర్ ముష్కం ప్రసన్న రామకృష్ణ గౌడ్,ప్రిన్సిపల్ సాయినాథ్,అధ్యాపకులు నరేష్,గణేష్, సత్య శీల అభినందనలు తెలియజేశారు.

## కుబీర్ గావ్ ఛలో అభియాన్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**కుబీర్,ఫిబ్రవరి 01, సూర్య మేజర్ న్యూస్**



భారతీయ జనతా పార్టీ కుబీర్ మండల గావ్ ఛలో అభియాన్ వర్క్ షాప్ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని ప్రతి ఒక్కరినీ కలిసి వారి అభిప్రాయాలు సేకరణ చెయ్యాలనే ఉద్దేశంతో కుబీర్ మండల పరిధిలోని ఆలయంలో కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. అంతేకాకుండా ప్రతి బిజెపి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలోని ప్రతి ఇంటికి చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సోన్ పి హెచ్ సి ని సందర్శించిన డిప్యూటీ జిల్లా వైద్యా, ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేందర్

**సోన్, ఫిబ్రవరి 01 సూర్య మేజర్ న్యూస్:**



డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ గురువారం సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులను 12 వారాల లోపునే నమోదు చేయాలని, రక్తహీనత బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ,గర్భవతులను గర్భవతి పరీక్షలను ఎప్పటికప్పుడు సమయానుసారంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అప్పుడే ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయిన బాలింతను పరీక్షించారు. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ అయ్యేట్లు ప్రతి అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే ఆసుపత్రి సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించి కేటాయించిన సమయం వరకు విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఆయుష్ డాక్టర్ వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ప్రాక్టికల్ పరీక్షలు

**నిర్మల్ ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా 38 సాధారణ పరీక్ష కేంద్రాలు నాలుగు ఒకేషనల్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. గురువారం రెండవ సంవత్సరం విద్యార్థులకు వృక్షశాస్త్ర ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పలు కళాశాలలో నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జాదవ్ పరశురామ్ తనిఖీ చేశారు.

## వినాయక షాపింగ్ మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**ముధోల్01ఫిబ్రవరి,సూర్య,మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లో ని కొత్త బస్టాండ్ సమీపంలో వి నాయక షాపింగ్ మాల్ ను గురువారం స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముధోల్ నియోజకవర్గం పారిశ్రామిక రంగంలో అభివృద్ధి దిశగా పయనిం చాలని పేర్కొ న్నారు. యువత వ్యాపా రాల పైన దృష్టి సాధించాలన్నా రు. దీంతో వినాయక షాపింగ్ మేనే జర్ బొగ్గుల అశోక్ ఎమ్మెల్యే సన్మానించి అభినందిం చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ దేవోజి భూమేష్, మాజీ జడ్పి టిసి లక్ష్మీ నర్సా గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోత న్న ,మండల ఇన్చార్జి తాటివార్ రమేష్, నాయ కులు సపటోల్ల పోతన్న, ధర్మపురి శ్రీనివాస్, బతునొల్ల సాయి,వరగంటి జీవన్, గంగా ప్రసాద్, గంగాధర్ తదితరులున్నారు.

## స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి ఎంపికైన దీప్తికి ఘన సన్మానం



**ముధోల్,01ఫిబ్రవరి. సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి మండల కేంద్రమైన ముధోల్ కు చెందిన చాతరాజు దీప్తి అనే యువతి ఎంపికైంది.దీంతో గురువారం వార్డు సభ్యులు షబానా ఖానం అజీజ్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వార్డ్ సభ్యురాలుగా, ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో స్టాఫ్ నర్స్ గా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు అదేవిధంగా ముధోల్ గ్రామం నుండి స్టాఫ్ నర్స్ కు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని దీప్తిని పలువురు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

**ముధోల్ ఫిబ్రవరి2ల్01,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్‌లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు మండల ప్రజాపరిషత్ నాయకులు గురువారం సన్మానం చేశారు. సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్‌తో పాటు వార్డు సభ్యులకు శాలువా వేసి మిఠాయిలు తినిపించి సన్మానించారు.గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముధోల్ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, ఎంపీటీసీ దేవోజీ భూమేష్,కో-ఆప్షన్ సభ్యుడు ఖలీద్,మాజీ సర్పంచ్ అనిల్,మాజీ ఉప సర్పంచ్ మోహన్, నాయకులు దుర్గాప్రసాద్,సంగోల్ల పోతన్న, వరగంటి జీవన్, బత్తిని సాయినాథ్, కపాటి బంటి, గుంజల నరసయ్య,ఎనుపోతుల సాయినాథ్,పద్మాకర్, సిరిపెల్లి ప్రసాద్, దేవోజీ మారుతి తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పాల్గొంటున్న ఇంద్రవెల్లి సభను విజయవంతం చేయండి..చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్న ఇంద్రవెల్లి బహిరంగ సభకు చెన్నూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఇంద్రవెల్లి సభకు హాజరై సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివేక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే 6 గ్యారంటీలు అమలు చేస్తారని అన్నారు. రానున్న రోజుల్లో కోల్ బెల్ట్ ప్రాంతంలో కొత్త గనులు ఏర్పాటు చేసి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సింగరేణిలో ఇప్పటికే 80శాతం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు స్థానికులకే ఇవ్వాలని యాజమాన్యం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని గుర్తు చేశారు. కాళేశ్వరంలో చాలా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, మిషన్ భగీరథలో సైతం 40 వేల కోట్ల కుంభకోణం జరిగిందని, నాసిరకం పైపులు వాడటంతో అంతటా లీకేజీలు వస్తూ, నీరు వృధాగా పోతుందని, ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోనే కాళేశ్వరం అతిపెద్ద కుంభకోణమని, దీనిపై కేంద్రం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. చెన్నూరు నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని, ఈజీఎస్ నిధులతో వీటిని నిర్మించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మార్చి లోపు మందమర్రి, చెన్నూరు పట్టణాలలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ప్రారంభించి యువతకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నాయకులు సొత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, ఎండి ఇసాక్, జావిద్, పాషా, గుడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా ఆదివాసి నాయకపోడు సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పెద్ది భార్గవ్

**మందమర్రి, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్**



ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా నూతన అధ్యక్షునిగా ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పెద్ది భార్గవ్ ఎన్నికయ్యారు.మంగళవారం గాంధారి ఖిల్లాలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేసినేని రాజయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా, జిల్లాలోని అన్ని మండలాల చెందిన సంఘం నాయకులు పాల్గొన్నారు.ఈసమావేశంలో ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పెద్ది భార్గవ్ నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కాగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు లవుడం రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు గంజి రాజన్న, తట్ల భీంరావు, కొమ్ముల బాపు, పల్లా చంద్రయ్య, జిల్లా నాయకులు పాలమాకుల భీమ్ సేన్, గుండం రాజేష్, నవనందుల రాంచందర్, మర్నేని రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడిగా పసుల వెంకటస్వామి

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండోసారి పసుల వెంకటస్వామి ఎన్నిక కాగా ఫోటో భవన్లో ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నల్ల సతీష్ ముఖ్య అతిథిగా హాజరై వెంకటస్వామికి నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని ఫోటో%డ%వీడియో గ్రాఫర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గని రవీందర్, కోశాధికారి శ్రీపతి రవి, శ్రీరాంపూర్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, నాయకులు అగ్గు సాగర్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





